
# మేడారం జాతరకు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం

- సమ్మక్క–సారలక్క జాతరను కుంభమేళాకు మించి నిర్వహించాలి
- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు,
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

6 లో




DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, జనవరి 14, 2026



# పల్లెల్లో సంక్రాంతి శోభ

**సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద**


- భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు
- సంక్రాంతితో కళకళలాడుతున్న పల్లెలు
- పిండి వంటకాల ఘుమఘుమలు.. ఇంటింటా పండుగ శోభ
- పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు

2 లో



సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు పల్లెలన్నీ పండుగ కళతో కళకళలాడుతున్నాయి. రంగురంగుల ముగ్గులు, వాకిట్లో గొబ్బిళ్ళ, కోడి పందేలు, హరిదాసుల కీర్తనలు, గాలిపటాలు, డుడుబసవన్నల ఆటపాటలతో గ్రామాలు ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఇంటింటా అరిసెలు, సకినాలు, బూరెలు, గారెలు, చకినాలు, మురుకులు వంటి సంప్రదాయ పిండి వంటకాల ఘుమఘుమలు వెదజల్లుతున్నాయి.

వైరా, (డీడీ 9 వార్త)



# నేడు మేడారంలో గుడి మెలిగే పండుగ

- మహాజాతర తొలి ఘట్టానికి శ్రీకారం
- మేడారం, కన్నెపెల్లి గుడుల శుద్ధి కార్యక్రమాలు
- సమ్మక్క గుడిలో ప్రత్యేక పూజలు
- దేవతా పూజా సామగ్రి శుద్ధి
- కొత్త వస్త్రాలు ధరించి ఆచారాలు
- ఈ పండుగతో మహాజాతర ముహూర్తం ఖరారు
- కన్నెపెల్లిలో సారలమ్మ గుడి శుద్ధి
- ప్రధాన పూజారి కాకసారయ్య ఆధ్వర్యం
- మహిళల పాల్గొనడంతో పండుగ సందడి
- దొడ్లలో గోవిందరాజు ఆలయ శుద్ధి
- ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యం
- గ్రామాల్లో నెలకొన్న పండుగ వాతావరణం
- కొత్త బట్టలతో భక్తుల ప్రత్యేక పూజలు

4 లో





# మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ?

- సమ్మక్క–సారలమ్మ జాతరలోనే మంత్రివర్గ సమావేశం?
- సోషల్ మీడియాలో వైరల్
- ఇంకా 13 రోజుల్లో మహాజాతర
- జోరుగా కొనసాగుతున్న జాతర ఏర్పాట్లు
- మేడారం రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో సమావేశం?
- సీఎం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి భేటీ చర్చ
- సీనియర్ నేతల ద్వారా బయటకు వచ్చిన సమాచారం
- జిల్లాలు, మండలాలకు విస్తరించిన ప్రచారం
- ఇది నిజమా? లేక ఊహాగానమా?
- మేడారంలోనే సమావేశంపై రాజకీయ వర్గాల్లో చర్చ
- జాతర పనులను మంత్రులకు చూపించేందుకేనా భేటీ?
- 256 కోట్లతో చేపట్టిన పనుల పరిశీలన?
- ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై ప్రత్యేక దృష్టి
- అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు

11 లో

మేడారం మహాజాతరకు ఇంకా 13 రోజులే మిగిలి ఉండగా, జాతర ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో మేడారంలోనే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ భేటీ ఎందుకు? మేడారంలోనే ఎందుకు? అనే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సమ్మక్క–సారలమ్మ మహాజాతర సందర్భంగా మేడారంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో సీఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ విషయం తొలుత సీఎం కార్యాలయం (CMO) ద్వారా కాంగ్రెస్ సీనియర్ నేతలకు తెలిసినట్లు తెలుస్తోంది. ఆ తరువాత ఈ సమాచారం ఒకరి నుంచి మరొకరికి చేరుతూ జిల్లాల స్థాయికి, అక్కడి నుంచి మండల కేంద్రాలకు, చివరకు సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించినట్లు సమాచారం. - ఏటూరునాగారం క్రైం, (డీడీ9 వార్త)

# పల్లెల్లో సంక్రాంతి శోభ



## సంక్రాంతి వచ్చిందే తుమ్మెద.. సరదాలు తెచ్చిందే తుమ్మెద



- భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు
- సంక్రాంతితో కళకళలాడుతున్న పల్లెలు
- పిండి వంటకాల ఘుమఘుమలు.. ఇంటింటా పండుగ శోభ
- పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు
- హరిదాసు కీర్తనలు.. గాలిపటాలు.. డుడుబసవన్నల ఆటలు
- సంప్రదాయ వస్త్రాల్లో యువతీయువకుల సందడి
- రైతులకు ఆనందం.. చేతికి వచ్చిన పంట
- కొత్త ధాన్యంతో పరమాన్నం, అరిసెలు, సకినాల తయారీ
- సంక్రాంతిలో నువ్వుల ప్రత్యేకత.. ఆరోగ్య రహస్యాలు
- రంగురంగుల ముగ్గులతో ముస్తాబైన వాకిళ్లు
- గంగిరెద్దులు, బుడబుక్కలతో వీధుల్లో ఉత్సవ వాతావరణం
- అదనపు సెలవులతో పల్లెలకు వెల్లువెత్తిన జనాలు
- ఆడపడుచులు, కొత్త అల్లుళ్లతో కుటుంబ సందడి
- ముగ్గుల పోటీలు, ఆటపాటలతో అంబరాన్నంటిన సంబరాలు
- లంగా ఓణీల్లో అమ్మాయిలు.. సంక్రాంతిలో మహిళలదే హవా



**వైరా,జనవరి 13(డీడీ 9 వార్త):** సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు పల్లెలన్నీ పండుగ కళతో కళకళలాడుతున్నాయి. రంగురంగుల ముగ్గులు, వాకిట్లో గొబ్బిళ్లు, కోడి పందేలు, హరిదాసుల కీర్తనలు, గాలిపటాలు, డుడుబసవన్నల ఆటపాటలతో గ్రామాలు ఉత్సవ వాతావరణాన్ని సంతరించు కున్నాయి. ఇంటింటా అరిసెలు, సకినాలు, బూరెలు, గారెలు, చకినాలు, మురుకులు వంటి సంప్రదాయ పిండి వంటకాల ఘుమఘుమలు వెదజల్లుతున్నాయి.

మూడు రోజుల సంక్రాంతి పండుగలో భాగంగా నేడు భోగి పండుగ జరగనుండగా, జనవరి 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. భోగి పండుగ రోజు ఉదయం భోగి మంటలతో పండుగ ప్రారంభమవుతుంది. పండుగలకు తోడు మరో రెండు రోజులు అదనపు సెలవులు రావడంతో పట్టణాల్లో నివసించే వారు, విద్యార్థులు, ఉద్యోగాలు-వ్యాపారాల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కుటుంబ సమేతంగా పల్లెలకు చేరుకున్నారు. దీంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి.

సంక్రాంతి వ్యవసాయాధారిత పండుగ కావడంతో ఈ సమయంలో పొలాల నుంచి వచ్చిన ధాన్యం ఇంటికి చేరుతుంది. చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందిస్తున్నారు. కొత్త బియ్యంతో నేరుగా అన్నం వండకుండా బెల్లం కలిపి పరమాన్నం, అప్పాలు, అరిసెలు, సకినాలు వంటి పిండి వంటలు తయారు చేయడం సంప్రదాయం. తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేసి నైవేద్యం సమర్పిస్తారు. అందుకే అక్కడ ఈ పండుగను 'పొంగల్'గా పిలుస్తారు. ప్రకృతికి, పంటకు, పశువులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పండుగను జరుపుకుంటారు.

సంక్రాంతి పండుగలో నువ్వులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. పిండి వంటలలో ఎక్కువగా నువ్వులను వినియోగిస్తారు. నువ్వులు శరీరానికి వేడి కలిగించే గుణం కలిగి ఉండటంతో ఈ కాలానికి అను కూలమైన ఆహారంగా భావిస్తారు. సూర్యుడి దిశ మారే ఈ సమయంలో నువ్వులు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పెద్దలు చెబుతున్నారు.

సంక్రాంతికి వాకిళ్ల ముందు వేసే రంగురంగుల ముగ్గులు గ్రామాలకు మరింత అందాన్ని తీసుకొ స్తున్నాయి. మూడు రోజులపాటు ప్రతి ఇంటి ముందూ ముగ్గులు దర్శనమిస్తాయి. హరిదాసులు, బుడబుక్కల వారు, గంగిరెద్దులతో వీధుల్లో తిరుగుతూ పండుగ సందడిని పెంచుతున్నారు. వీరికి తోచినంత సహాయం చేయడం భగవంతుడికి చేసిన సేవగా గ్రామస్తులు భావిస్తున్నారు.

మారుతున్న కాలానికి తగ్గట్టు నిత్యజీవితంలో పనుల ఒత్తిడితో బిజీగా ఉండే ప్రజలకు సంక్రాంతి పండుగ ప్రశాంతతను అందిస్తోంది. ఆడపడుచులు, కొత్త అల్లుళ్లు, కొత్తగా పెళ్లైన దంపతులు పల్లెలకు చేరడంతో కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరు స్తున్నాయి. ముగ్గుల పోటీలు, ఆటపాటలు, సంప్రదాయ వస్త్రధారణతో యువతీ-యువకులు సంక్రాంతి సంబరాలను అంబరాన్నంటేలాగా జరుపు కుంటున్నారు. లంగా ఓణీల్లో సింగారించుకున్న అమ్మాయిల అందాలతో ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకంగా నిలుస్తోంది.







# ఏఐఎఫ్టిపి దక్షిణ భారత విభాగం లో మంథని వాసికి చోటు

**మంథని జనవరి 13 (డిడి 9 వార్త);**

మంథని వాస్తవ్యులు హైదరాబాద్ లో ప్రముఖ టాక్స్ అడ్వకేట్ నగేష్ రంగి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టిషనర్స్ (ఏఐఎఫ్టిపి) దక్షిణ భారత విభాగం నిర్వాహణ కమిటీలో సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ పదవికి మంథని చెందిన న్యాయవాది జాతీయ స్థాయిలో ఎంపిక కావడం విశేషం. దేశవ్యాప్తంగా వేలాది టాక్స్ ప్రాక్టిషనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏ ఐ ఎఫ్ టి పి వంటి ప్రతిష్టాత్మక జాతీయ సంఘంలో దక్షిణ భారత విభాగంలో సంయుక్త కార్యదర్శిగా పదవి పొందటం ఆనందంగా ఉందని రంగి నగేష్ తెలిపారు. ఈ ఎన్నిక ద్వారా వృత్తి పరమైన నైపుణ్యం,సంస్థాగత అనుభవం, నాయకత్వ ప్రతిభకు జాతీయ స్థాయిలో సంపూర్ణ గుర్తింపు లభించినట్లు భావిస్తున్నారు. గతంలో నగేశ్ రంగి తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వరుసగా రెండు పర్యాయములు బాధ్యతలు చేపట్టి, సంఘాన్ని సుస్థిరమైన మార్గంలో ముందుకు నడిపించారు. 2025లో సదరన్ జోన్ తెలంగాణ సమన్వయకర్త గా బాధ్యతలు నిర్వర్తించారు. వీరు సంఘ సభ్యుల సంక్షేమం, వృత్తి పరమైన సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో నిరంతర కృషి చేస్తున్నారు. సంఘ అభివృద్ధికి విశేష సేవలు అందించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల టాక్స్ ప్రాక్టిషనర్ల సమస్యలను ఉన్నత వేదికలపై ప్రస్తావించారు. జీఎస్టి అమలు, చట్టపరమైన మార్పులు, ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై అనేక అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. వృత్తి పట్ల అపారమైన అంకితభావం, నాయ



కత్వ సామర్థ్యం, క్రమశిక్షణతో కూడిన నిరంతర సేవలను పరిగణనలోకి తీసుకున్న ఏఐఎఫ్టిపి జాతీయ నాయకత్వం రంగి నగేష్ తో పాటు తెలంగాణకు చెందిన ఖమ్మం జిల్లా వాసి ఉల్లిబోయిన సైదులు 2026-27 కాలానికి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోఆప్టెడ్ సభ్యులుగా వసంత కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ ఎన్నిక ద్వారా తెలంగాణ నుండి, జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించిందని వృత్తి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. సదరన్ జోన్ లో వీరితో పాటు తెలంగాణ నుండి టి వి సుబ్బారావు సమన్వయకర్తగా, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా హైదరాబాద్ నుండి విఠల్ రామరాజు, కాట్రగడ్డ నరేంద్రబాబు, కె.నర్సింగ రావు, రమణమూర్తి, బాలకృష్ణ, సమ్మయ్య, దుర్గాప్రసాద్ రావు ఖమ్మం, మల్లికార్జున్ దేవ్ కరీంనగర్, వెంకటరమణ, నల్గొండ తదితరులు ఎన్నికైన్నారు. ఈ నియామకం యువ టాక్స్ ప్రాక్టిషనర్లకు స్పూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర టాక్స్ ప్రాక్టీషనర్ల సమస్యలను జాతీయ వేదికపై మరింత బలంగా ప్రస్తావించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నియామకంతో కష్టపడి పనిచేస్తే జాతీయ స్థాయిలోనూ గుర్తింపు సాధ్యమేనన్న నమ్మకాన్ని బలపరుస్తోందని తెలియజేసారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

**మంథని, జనవరి 13 (డిడి 9 వార్త) ;**

మంథని మండలం పోతారం గ్రామంలో ఎడ్ల వెంకటమ్మ స్మారక ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం పోతారం మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీలత, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సత్య నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలకు అనుహ్య స్పందన లభించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు రావడంతో పోటీల్లో యువతులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటా పోటీగా వేసిన ముగ్గులు పరువురిని ఆకట్టుకున్నాయి. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ముగ్గులు వేసిన మహిళలకు, పోటీల్లో గెలుపొందిన సౌతాకరి కీర్తి, దాసరి లక్ష్మి, కారంగుల రమాదేవి, దాసరి హేమలత లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు తోపాటు ప్రోత్సాహక బహుమతులు, నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొట్టమొదటిసారిగా ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళల్లో చైతన్య స్ఫూర్తిని నింపేలా కృషిచేసిన నిర్వాహకు




లు ఎడ్ల సంతోష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య, ఉపసర్పంచ్ దాసరి వెంకటస్వామి, నాగారం సర్పంచ్ బెల్లం కొండ శ్రీదేవి సత్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడిల పైన దాడులు పెరుగుతున్నాయి

- **భారాస పార్టీ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్టీలైన కేవలం లంబాడీల కులం పైన దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తు జిల్లా కేంద్రంలో పత్తి పల్లి గ్రామానికి చెందిన పలువురు పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఒక ప్రకటన విడుదల చేసారు. 2024 నవంబరు లో సాక్షాత్తు ముఖ్య మంత్రి జిల్లా అయినా వికారాబాద్ జిల్లాలో లగచర్ల గ్రామంలో లంబాడీ గిరిజనులపైన దాడులు జరిగి వారిపైన అనేక కేసులు పెట్టి అనేక రోజులు జైలులో వేసినారు. అయినా కూడా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టిపట్టనట్టు వ్యవహరించడం గిరిజన లంబాడీల మీద ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అని అన్నారు. మరల ఇపుడు ముఖ్య మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొయినా బాద్ మండలం పెద్ద మంగళ వారం గ్రామంలో ఎస్సీ,ఎస్టీ,బీసి



మరియు మైనారిటీ లకు చెందిన ఇళ్లను కొద్ది మంది వ్యక్తులు దౌర్జన్యం గా కులగొట్టి కిరాయి గుండాలతో కొట్టిస్తే ప్రభుత్వం పట్టిపట్టనట్టు వ్యవహరించడం భాదిత కుటుంబాలను పట్టించుకోక పోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సందర్భంలో మాట్లాడుతూ నేను ఈ ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్నాను అంటే నా గిరిజన సోదరుల కృషి కష్టార్జితం శ్రమ ఎంతో ఉందని మాట్లాడిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇలా గిరిజనుల మీద దాడులు జరుగుతుంటే నోరు మెదపకపోవడం ఇట్టి దాడులకు పాల్పడిన వారి పైన చర్యలకు ఆదేశించకపోవడం దేనికి సంకేతమో ముఖ్యమంత్రి గిరిజనులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజనుల మీద ఒక పద్ధతి ప్రకారం దాడులు జరుగుతు ఉన్నాయి మరి ఇలా దాడులు జరుగుతున్న క్రమంలో దాడులకు పాల్పడిన వారిపై ఎలాంటి చేర్యలు తీసుకున్నారో ప్రభుత్వం ఎస్టీలకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇకనైనా ఈ దాడులకు పాల్పడిన వారిపైన కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి దాడులకు పాల్పడకుండా నేరస్తులపైన కఠిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి వారికి అన్ని విధాల న్యాయం చేసి ఆదుకుంటామని భరోసనిచ్చి గిరిజనుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో బాధిత గిరిజన కుటుంబాలకు అండగా నిలిచి రాష్ట్రంలో అన్ని గిరిజన సంఘాలను, మేధావులను,విద్యార్థి సంఘాలను,మహిళా సంఘాలను అందరిని కలుపు కొని దశల వారీగా ప్రభుత్వం పైన ఉద్యమం చేసి ప్రభుత్వ నిర్లక్ష ధోరణిని ఎండగడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య మురళి నాయక్,నునావత్ రాజు,మహేష్,రవీందర్, వీరన్న,సాంబు,లింగన్న,జరుపుల పవన్ లాలు,లాలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం తమ్ముడు పై అన్న, కుమారులు దాడి

- **కర్రతో తలపై కొట్టి హత్యాయత్నం**
- **తీవ్ర గాయాలతో**
- **ప్రాణాపాయం నుండి బయటపడిన బాధితుడు**
- **కేసు నమోదు చేసుకున్న గణపురం పోలీసులు**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ వలీ మహమ్మద్, భార్య అనిఫా బేగం, ఇద్దరు కుమారులు మహమ్మద్ రహీం, మహమ్మద్ తాజుద్దీన్లు ఆస్తికోసం దాడి చేసి హత్యయత్నం చేశారు. వివరాలు లోనికి వెళితే..... వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ అహమ్మద్ గత 40 సంవత్సరాల క్రితం బతుకు దేరువు కోసం లక్ష్మీదేవి పేటలో ఉంటున్నారు. వీరి కుటుంబాలు 1986లో సంవత్సరంలో వేరు వేరు కుటుంబాలుగా ఏర్పడి తల్లిదండ్రుల ఆస్తులు, చిరాస్తులు, పట్టా భూములు పంపకాలు చేసుకొని ఎవరికి వారు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏటూర్ నాగారం మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవల లక్ష్మీదేవి పేటకు రావడం జరిగింది. తన తల్లిదండ్రుల వారసత్వ ఆస్తులు సీతారాంపూర్ లో ఉన్న భూములను, కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులకు కౌలుకు ఇవ్వడం జరిగింది. శనివారం నాడు సీతారాంపూర్ పొలాల వద్దకు వచ్చి కౌలుదారులు ట్రాక్టర్లతో పనిచేస్తుండగా వారితో మాట్లాడుతున్న క్రమంలో మహమ్మద్ వలీ మహ్మద్ అతని భార్య హనీఫా వేగం కుమారులు మొహమ్మద్ రహీం మహమ్మద్ తాజుద్దీన్లు కర్రతో వచ్చి నాపై దాడి చేసి విపరీతంగా కొట్టి తల పగలగొట్టినారు. గణపురం పోలీస్ స్టేషన్లో పై వ్యక్తులతో మాకు ప్రాణహాని ఉన్నదని ఫిర్యాదు చేయడం జరిగింది. భూపాలపల్లి 100 పడకల దవాఖానాలో చికిత్స పొందుతున్నారు. గతంలో కూడా వీరిపై ఘనపురం పోలీస్ స్టేషన్ లో రెండుసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. తనకు డబ్బు బలం, రాజకీయ బలం తో నన్ను ఎవరు ఏమి చేయలేరని, నిన్ను చంపుతామని వెంబడిస్తున్నారు, వారి పేర్లు మొహమ్మద్ రహీం, మహమ్మద్ తాజుద్దీన్లతో నాకు ప్రాణభయం ఉన్నది. కావున దయచేసి పోలీస్ అధికారులు చట్టరీత్య చర్య తీసుకుని నాకు రక్షణ కల్పించాలని మహమ్మద్ సర్వర్ అహ్మద్ విజ్ఞప్తి చేస్తున్నాను. కాగా గణపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మేడారం జాతర భక్తులకి టోల్ రుసుము మినహాయించాలి

- **ములుగు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినటువంటి తెలంగాణ కుంభమేళగా పిలుచుకునే మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా ఇప్పటి నుండే భక్తుల తాకిడి పెరుగుతుంది. కనుక ములుగు జిల్లా జవహర్ నగర్ దగ్గరున్న టోల్ గేట్ తో పాటు జాతర దారిలో ఉన్న ఇతర టోల్ గేట్ల వద్ద జాతరకు వస్తున్న భక్తులకు టోల్ రుసుమును చెల్లించే దగ్గర వాహనాలు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తుంది.దాని వల్ల ట్రాపిక్ అంతరాయం కూడా జరుగుతుంది. కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏది అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా వెళ్తున్న వాళ్ళకి ఎలాగైతే టోల్ రుసుమును మినహాయించారో మేడారం జాతర కు వస్తున్న భక్తులకి కూడా టోల్ రుసుమును జాతర సందర్భంగా ఎత్తివేయాలి అని బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మైనారిటీలకు నిధులు మంజూరు పట్ల హర్షం

**మంథని, జనవరి 13 (డిడి 9 వార్త);**

మంథని పట్టణంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడం పట్ల జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు మోహ్మద్ సర్దార్ ఖన్, ఉపాధ్యక్షులు యండి వసీయోద్దీన్(షాహిద్), కార్యదర్శి మోహ్మద్ ఆఫ్జల్, ప్రచార కార్యదర్శి ఆలీం ఖాన్ లు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్ పల్లి ఈద్ మజీద్ పునని



ర్మాణం కోసం రూ. 30 లక్షలు, ఖబ్రస్తాన్ ప్రహరీగోడ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు .



# ములుగు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ఇంచార్జి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొక్కా సత్తి రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు

తేదీ:13012026 మంగళవారం నాడు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ములుగు మండల ఇంచార్జి పీఏసిఎస్ మాజీ చైర్మన్ బొక్కా సత్తి రెడ్డి గారు పాల్గొన్నారు

మండలంలోని ముఖ్య నాయకులకు క్లస్టర్ల వారిగా ఇంచార్జీలను నియమించారు.

ఈ నెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతర ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా మండల నాయకులకు మండలం నుండి మేడారం వరకు పెద్ద ఎత్తున పాల్గొనే విదంగా మండల నాయకులు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని సమావేశంలో వివరించారు. నూతన్ సర్పంచులు బాధ్యత తీసుకుని ముందుకురావాలని సూచించారు.

ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమార్ గౌడ్ ,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుంటొజు పావని,నూతనంగా ఎన్నికయిన గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,గ్రామ కమిటీల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలి

- **పిలుపునిచ్చిన ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,**
- **ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ములుగు మండల ఇంచార్జి బొక్క సత్తిరెడ్డి ...**
- **మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు...**
- **జనవరి 18 మరియు 19 తేదిల్లో మేడారం జాతర పునర్నిర్మాణ ప్రారంభోత్సవం...**
- **కార్యకర్తలు, ప్రజలు అందరూ భారీ ఎత్తున తరలి రావాలి...**
- **ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి...**
- **మేడారం జాతర వైభవం ప్రపంచం నలుమూలల తెలియజేస్తాం...**
- **సమ్మక్క సారలమ్మ పోరాటం ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని నింపాలి...**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తేది: 13.01.2026 ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మరియు ములుగు మండల ఇంచార్జి బొక్క సత్తిరెడ్డి విచ్చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్, రవి యాదవ్ మరియు సత్తిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18 మరియు 19 వ తారీకుల్లో మేడారం జాతర శాశ్వత పనుల పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న శుభ సందర్భముగా ముఖ్యమంత్రి గారికి ఘనంగా ఆహ్వానం పలకాలని, కార్యకర్తలందరూ ఐకమత్యంతో ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి భారీగా జనాల్ని తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి సీతక్క మేడారం జాతర ప్రపంచం నలుమూలల తెలిసేలా అభివృద్ధి చేస్తుందని, ఆ అభివృద్ధిని చూడడానికి రెండు కళ్ళు సరిపోవని అన్నారు. మేడారం అభివృద్ధి చేయడంలో సీతక్క విజయవంతం అయ్యారని, సీతాక్ గారి ఖ్యాతి మరియు సమ్మక్క సారలమ్మ తల్లుల పోరాట పటిమ ఖండాంతరాలు దాటుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి మరియు సర్పంచ్ మునిసేపల్లి కుమార్ గౌడ్, ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, గుంటోజు పావని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# నేడు మేడారంలో గుడి మెలిగే పండుగ

- **మహాజాతర తొలి ఘట్టానికి శ్రీకారం**
- **మేడారం, కన్నెపెల్లి గుడుల శుద్ధి కార్యక్రమాలు**
- **సమ్మక్క గుడిలో ప్రత్యేక పూజలు**
- **దేవతా పూజా సామగ్రి శుద్ధి**
- **కొత్త వస్త్రాలు ధరించి ఆచారాలు**
- **ఈ పండుగతో మహాజాతర ముహూర్తం ఖరారు**
- **కన్నెపెల్లిలో సారలమ్మ గుడి శుద్ధి**
- **ప్రధాన పూజారి కాకసారయ్య ఆధ్వర్యం**
- **మహిళల పాల్గొనడంతో పండుగ సందడి**
- **దొడ్లలో గోవిందరాజు ఆలయ శుద్ధి**
- **ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యం**
- **గ్రామాల్లో నెలకొన్న పండుగ వాతావరణం**
- **కొత్త బట్టలతో భక్తుల ప్రత్యేక పూజలు**

**ఏటూరునాగారం క్రైం,జనవరి 13 (డీడీ9 వార్త )**

మేడారం మహాజాతరకు ముందస్తు ఆచారాల్లో కీలకమైన గుడి మెలిగే పండుగ బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పండుగతో మహాజాతర తొలి ఘట్టం అధికారికంగా ప్రారంభమవుతుంది. పండుగలో భాగంగా మేడారం, కన్నెపెల్లి ప్రాంతాల్లోని దేవాలయాలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

మేడారంలో సమ్మక్క గుడిని ప్రధాన పూజారి ఆధ్వర్యంలో మంచినీటితో శుద్ధి చేస్తారు. ఆలయ ప్రాంగణంతో పాటు దేవతా పూజాసామగ్రిని శుభ్రపరచి పండుగకు సిద్ధం చేస్తున్నారు. అటుకును కూడా శుద్ధి చేసి పూజలకు సిద్ధంగా ఉంచుతున్నారు. ఈ సందర్భంగా పూజారులంతా పావిత్ర స్నానాలు చేసి, కొత్త వస్త్రాలు ధరించి ఆచారాలను నిర్వహిస్తారు. ఈ పండుగతోనే మహాజాతర ముహూర్తాన్ని ఖరారు చేస్తారు.

**కన్నెపెల్లిలో సారలమ్మ గుడి శుద్ధి**


గుడి మెలిగే పండుగలో భాగంగా కన్నెపెల్లి గ్రామంలోని సారలమ్మ గుడిని



కూడా మంచినీటితో శుద్ధి చేస్తారు. ప్రధాన పూజారి కాకసారయ్య ఆధ్వర్యంలో గుడి శుద్ధి కార్యక్రమం జరుగనుంది. పూజకారి కాకిరణ్‌తో పాటు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పండుగ సందర్భంగా కన్నెపెల్లి గ్రామంలోని ఇళ్లన్నీ శుభ్రపరుచుకుని పండుగకు సిద్ధమవుతున్నాయి.

**దొడ్లలో గోవిందరాజు ఆలయంలో పండుగ సందడి**

ఏటూరునాగారం మండలం దొడ్ల గ్రామంలో గోవిందరాజు ఆలయాన్ని కూడా పండుగకు సిద్ధం చేస్తున్నారు.



ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇతర పూజారులు గుడి శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. గుడి మెలిగే పండుగతో దొడ్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. గుడి మెలిగే పండుగతో మేడారం మహాజాతరకు సంబంధించిన ఆధ్యాత్మిక వాతావరణం గ్రామాలన్నింటినీ కమ్మేసింది. భక్తులు, పూజారులు మహాజాతర కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

# పైసలు పాతర..!? మేడారం జాతర..!?




- భక్తులకు కష్టాల జాతర........!?
- అరకొర పనులు జాతర.........!?
- ముంచుకొస్తున్నా పూర్తికాని అభివృద్ధి పనులు.
- కాన్వాయిల వేగం తప్ప మేడారంలో పనుల వేగంగా ఎందుకు మారడం లేదు.?
- దర్శనం కంటే ముందే భక్తులు దుమ్ము ధూళితో నిండిపోయి.
- ఇది భక్తికి అవమానమని, విశ్వాసంపై నిర్లక్ష్యం.
- హోలీ పండుగలా రంగులమయంగా మారిపోతున్న భక్తులు.
- నిధుల మాయాజాలమా.....!?,
- కోట్ల రూపాయల నిధులు ఏమవుతున్నాయి...!?
- సౌకర్యాల కొరత,తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు ఘాట్ల వద్ద భక్తుల అవస్థల జాతర.
- హెళ హేళ బోతున్న మేడారం,నిత్యం లక్షలాది మంది వస్తున్నా పట్టించుకోని పాలకులు.
- అమ్మల మొక్కులు తీర్చుకోవడానికి వస్తే.. అధికారుల నిర్లక్ష్యానికి బలికావాలా...?
- దేహమంతా నింపుకొని భక్తితో వస్తే దుమ్ము ధూళి తరిమేస్తోంది వెళ్ళు వెళ్ళమంటూ..
- పాలకులు మారినా.. పనులు మాత్రం పెండింగే,
- మేడారం భక్తుల కష్టాలు తీరేది ఎప్పుడు.?
- పనులను వేగవంతం చేయాలని భక్తుల డిమాండ్.
- భక్తుల కష్టాలే ప్రభుత్వ వైఫల్యానికి సాక్షాలు...!
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్,

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

సమ్మక్క-సారక్క మహాజాతర అనగానే భక్తి, విశ్వాసం, ఆదివాసీ సంప్రదాయాల పవిత్ర సమ్మేళనం గుర్తుకు వస్తుంది. అయితే అలాంటి విశిష్ట జాతరలో దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులు ఎదుర్కొంటున్న కష్టాలు, అసౌకర్యాలు ప్రజాపాలన ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ రోజు మేడారం చేరుకున్న చుంచు కుమార్, అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం జాతర ప్రాంగణమంతా పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లు, జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా చూసిన తరువాత "గుండె తలుక్కుమన్నట్టు అనిపించింది" అంటూ మేడారం దినపత్రికకు పంపిన తన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఇది సమ్మక్క,సారక్క దర్శనమా...లేదా భక్తుల సహనాన్ని పరీక్షించే వ్యవస్థానా...?అంటూ ప్రశ్నించిన ఆయన, పైసలు పాతర పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అమ్మవారి దర్శనానికి వెళ్లే మార్గాల్లో సరైన రహదారులు లేక, దుమ్ము-ధూళి ఎగసిపడుతూ భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దర్శనం కంటే ముందే భక్తులు దుమ్ము ధూళితో కప్పబడిపోతూ, హోలీ పండుగలా రంగులమయంగా మారడం బాధాకరమని అన్నారు. ఇది భక్తికి అవమానమని, విశ్వాసంపై నిర్లక్ష్యమని ఘాటుగా వ్యాఖ్యానించారు. మేడారం జాతర అంటే భక్తి, విశ్వాసం మాత్రమే కాదు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల గౌరవం. కానీ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు చూస్తే బాధ్యతలన్నీ గాలికి వదిలేసినట్టు స్పష్టంగా కనిపిస్తోందని చుంచు కుమార్ మండిపడ్డారు. అసంపూర్తి పనులు, ప్రణాళికల లేమి, అవ్యవస్థ కారణంగా భక్తులు తీవ్ర శ్రమకు గురవుతున్నారని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి అపారమైన భక్తితో వచ్చే ప్రజలు గంటల తరబడి నడవాల్సి రావడం, తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి స్థలాలు వంటి కనీస వసతులు కూడా లేకపోవడం పాలన వైఫల్యాన్ని కళ్ళకు అద్దినట్టుగా చూపించారు. భక్తుల కోసం నిర్వహించాల్సిన జాతర, భక్తులకే శ్రమగా మారితే అది భక్తి పండుగగా ఎలా నిలుస్తుందని ప్రశ్నించారు. భక్తుల కష్టాలను పట్టించుకోని పాలన భక్తిని పెంచదని, బాధను మాత్రమే మిగులుస్తుందని ఆయన స్పష్టం చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చవుతుందంటే అవి ఎక్కడికి వెళ్తున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రుల కాన్వాయిలు వచ్చి వెళ్లడమే తప్ప, మేడారం అభివృద్ధి మాత్రం ముందుకు సాగడం లేదని చుంచు కుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాన్వాయిల వేగం మేడారంలో పనుల వేగంగా ఎందుకు మారడం లేదని ప్రశ్నించారు. కాగితాలపై ప్రకటనలు తప్ప, క్షేత్రస్థాయిలో ఆచరణ కనిపించడం లేదని, ఇదే ప్రజాపాలన ప్రభుత్వ నిజ స్వరూపమని వ్యాఖ్యానించారు. మేడారం జాతరపై తక్షణమే సమగ్ర సమీక్ష నిర్వహించి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించకపోతే ప్రజాధర్మ పార్టీ తరఫున ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు. ఇది రాజకీయ అంశం కాదని, కోట్లాది భక్తుల విశ్వాసానికి సంబంధించిన ప్రజాధర్మ సమస్య అని స్పష్టం చేశారు. భక్తి పేరుతో నిర్లక్ష్యం కాదు. విశ్వాసానికి గౌరవమే నిజమైన పాలన, అని చుంచు కుమార్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ, ప్రజా వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి.

# వాహనాలు అతి వేగంగా నడపవద్దు: ఎస్పీ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 13:**




వాహనాలు అతివేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు.జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా, మొదటి రోజున మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ పాల్గొని ప్రజలకు కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు.ఎస్పీ మాట్లాడుతూ,

"అరైవ్ అలైవ్' అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలనీ., ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందనీ అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరు. అలాంటి దుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి" అని అన్నారు.

రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం మరియు అజాగ్రత్త వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం చలానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతి వాహనదారుడు గ్రహించి తప్పని సరిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సభలలో పోలీస్ అధికారులు నిర్వహించనున్నారని, జనవరి 24 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తూ, బాధ్యతగా వాహనాలు నడిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ సరవయ్య, రూరల్ ఎస్ఐ దీపిక, ఈదులపూసపల్లి సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు

- రోడ్లపై ప్రయాణం చేసేటపుడు జాగ్రత్తగా ఉండాలి ---డిఎస్పి రవీందర్ రెడ్డి.

**మణుగూరు. జనవరి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు.సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సూచించారు.గాలిపటాలను ఎగురవేసేందుకు చైనా మాంజాను వాడటం వలన మనుషులతో పాటు, పక్షుల ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉందని ఆయన అన్నారు. చైనా మాంజా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ పూట రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని,నిషేధిత మాంజాపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని ఆయన స్పష్టం చేశారు.




## పెద్దవంగర మండల ఎంపీడీవో కార్యాలయానికి తాళం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (పెద్దవంగర) జనవరి 13:**

అద్దె డబ్బులు చెల్లించకపోవడంతో ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది.మంగళవారం భవనం యజమాని రాంపాక నారాయణ ఉదయం ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశారు.కొంత సమయం ఉద్యోగులు బయటే ఉండాల్సి వచ్చింది. పెద్దవంగర మండలంగా ఏర్పడినప్పటి నుంచి ఎంపీడీవో కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతుందనీ,30 నెలల కిరాయి ఇవ్వడం లేదనీ ఆరోపించారు.

గత సం.రం 8నెలల అద్దె బకాయికి సంబంధించి రూ.56 వెయ్యిల చెక్కును సిద్ధం చేసి ఎస్ టీ వో లో ఇవ్వగా , వెయిటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్ అని ఆన్లైన్ లో చూపిస్తున్నదనీ,ఇప్పటికీ ఆ ఆ డబ్బు తనకు అందలేదని భవన యజమాని తెలిపారు. దీంతో మొత్తం రూ.2,10,000 అద్దె బకాయిలు, అదేవిధంగా రూ.1లక్ష 80వెయ్యిల కరెంట్ బిల్లు బకాయి ఉండడంతో,విషయం తెలుసుకున్న ఎంపీడీవో వేణుమాధవ్ కార్యాలయానికి చేరుకొని పెండింగ్ కిరాయి చెల్లిస్తానాన్ని భరోసా ఇవ్వడంతో రాంపాక నారాయణ కార్యాలయ తాళాన్ని తీశాడు.



## కాంగ్రెస్ ప్రభుత్వం, పేదల ప్రభుత్వం: ఎమ్మెల్యే

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 13:**

బయ్యారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో తాహసిల్దార్ నాగరాజ్,ఎంపిడిఓ దీపిక అధ్యక్షతన కల్యాణలక్ష్మి,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆసరా పెన్షన్,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.మండలంలో ఇప్పటివరకు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో 541 మందికి ఐదు కోట్ల 48 లక్షల 63 వేల,568 రూపాయలను ప్రజలకు వివిధ పథకాల్లో భాగంగా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. మంగళవారం మండలంలో 51 మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను,29 సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసి మహిళలకు, రోగులకు ఆసరాగా నిలిచినట్లు తెలిపారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,జగ్గు తండ సర్పంచ్ బొల్లి జయంతి,మాజీ సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి,సిఐ రవీందర్,ఎస్సై తిరుపతి,ఇతర సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు దాదాపు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం










- **సమ్మక్క–సారలక్క జాతరను కుంభమేళాకు మించి నిర్వహించాలి**
- **రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు,**
- **సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ**
- **రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ, ... శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు-సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్సఅప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కారించారు.





# సంప్రదాయాల సంరక్షణే మన లక్ష్యం..

- **ముత్యాల ముగ్గులే మన సంస్కృతికి ప్రతీకలు..**
- **సంక్రాంతి సంబరాలకు రంగులు అద్దిన ముగ్గుల పోటీలు..**



**మణుగూరు. జనవరి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లో సంక్రాంతి సందడి ముందే మొదలయ్యింది.మంగళవారం నాడు మణుగూరు పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి ప్రాంగణంలో, మరియు విప్పలసింగారం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా సోదరీమణులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ..ముగ్గులు మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిబింబాలని,మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను,కళానైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు.ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.చివరగా పర్యావరణ పరిరక్షణకు సందేశంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,ప్రజాప్రతినిధులు వంద పడకల హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. సునీల్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌరీ ప్రసాద్, విప్పలసింగారం సర్పంచ్ పాల్వంచ.రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల.కనకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, మాజీ సర్పంచ్ దొబ్బల.వెంకటప్పయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలమూరు.రాజు, ఐఎన్ టియుసి రాష్ట్ర నాయకులు సామా. శ్రీనివాస్ రెడ్డి, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిటిపిఎస్ అధికారులు..

**మణుగూరు. జనవరి 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు భద్రాద్రి పవర్ ప్లాంట్ కు చెందిన ప్రసాద్ (సివిల్ 2), దాస్ లు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర, మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి,ప్రజాసేవలకు సంబంధించిన అంశాలపై సానుకూల చర్చ జరిగింది. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే నాయకత్వాన్ని వారు ప్రశంసించారు.

## మొబైల్‌లో సిఎంపిఎఫ్ బ్యాలన్స్ చూసుకోవచ్చు: కమిషనర్లు

**మంథని, జనవరి 13 (డిడి 9 వార్త);**

సింగరేణి సంస్థకు చెందిన ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఇకపై తమ సిఎంపిఎఫ్ బ్యాలన్స్‌ను మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా చూసుకోవచ్చని కమిషనర్లు హరిప చౌరీ, డాక్టర్ గోవర్ధన్ తెలిపారు.

మంగళవారం రామగుండం-3 ఏరియాలోని జి.యం కార్యాలయంలో, ఓ.సి-1 ఉపరితల గనిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు వాహనాల డ్రైవర్లకు వారి సిఎంపిఎఫ్ బ్యాలన్స్ వివరాలను సి-కేర్స్ వెబ్‌సైట్ ద్వారా వారి వారి మొబైల్ ఫోన్లలో ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ బ్యాలన్స్‌ను ఎలా పరిశీలించుకోవాలో వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్లు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలోనే మొట్టమొదటిసారిగా రామగుండం-3 ఏరియాలో కాంట్రాక్టు డ్రైవర్ల కోసం చేపట్టిన ఈ ప్రయత్నం విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే తరహా కార్యక్రమాన్ని త్వరలో సింగరేణి సంస్థలోని అన్ని ఏరియాల్లో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

ఇకపై సిఎంపిఎఫ్ బ్యాలన్స్ తెలుసుకునేందుకు పాస్‌బుక్ చిట్టీ అవసరం లేకుండా, ఎప్పుడైనా ఎక్కడి నుంచైనా మొబైల్ ఫోన్ ద్వారా తమ బ్యాలన్స్ అమౌంట్‌ను సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా కార్మికులకు సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని కమిషనర్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, డిప్యూటీ పిఎం సునీల్ ప్రసాద్, ఫైనాన్స్ విభాగ అధికారి భరత్, సిబ్బంది అనిత, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





## గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

**డిడి9వార్త / రామగుండం జనవరి 14:**

స్థానిక ఐబీ కాలనీ, బస్ డిపో ప్రక్కన గల గోదావరిఖని లోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం ఉదయం 11:30 గంటలకు గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం భక్తుల నడుమ ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించబడింది.ఈ కల్యాణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి దర్శనంతో పాటు కల్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, పుష్పాలంకరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ అర్చన - సంతోష్‌రావు అంబటి మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గోదా రంగనాథుల కల్యాణం దర్శించడం వల్ల భక్తులకు సుఖసంతోషాలు, కుటుంబ సమైక్యత, శుభఫలితాలు కలుగుతాయని తెలిపారు. కల్యాణానికి సహకరించిన భక్తులు, దాతలు, ఆలయ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం చివరలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి, దేవాలయ నిర్మాణానికి మరియు కల్యాణానికి సహకరించిన వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సంతోష్‌రావు అంబటి, జి.శ్రీనివాస్ ,పల్లెర్ల కృష్ణప్రసాద్ ,కోటేశ్వరరావు, మిట్ట శంకర్ ,ముప్పు రాజమౌళి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించండి

- **నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విజ్ఞప్తి**



**మంథని, జనవరి 13 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించని నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించారు. రామగిరి ఖిల్లాలోని మేడిపల్లి శివారులో 200 ఎకరాల భూములు తీసుకుంటున్నారు. మా గ్రామాభివృద్ధికి సహకరించలని కోరారు. ఇండస్ట్రీయల్ పార్కు కొరకు భూములను తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించగలరనీ మనవి. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్‌మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్అండ్ బీ రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తులభూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి (పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎస్ఐ ఆఫ్ డి/83 ప్రధానకాలువ వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు. రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్నలైన్ అధ్వాన్నంగా మారింది. నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయించగలరు.



# రసవతరంగా వాలీబాల్ క్రీడలు

- **హాజరైన మూడు జిల్లాల క్రీడాకారులు**

**కరకగూడెం, జనవరి 13 (డి డి 9 వార్త)**

కరకగూడెం మండల పరిధిలోని తాటిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలు రెండవ రోజు రసవతరంగా కొనసాగాయి ఈ క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం ములుగు మహబూబాబాద్ క్రీడాకారులు హాజరవగా క్రీడలు ఉత్కంఠగా కొనసాగగాయి ప్రజలు ఆసక్తితో తిలకించారు రెండో రోజు పాపాయిగూడెం టీం మీద రాయన పేట గెలుపొందగా, వెంకటాపురం టీమ్ మీద లక్ష్మీ నరసాపురం గెలుపొందగా, తిమ్మాపురం కామారం రాజుపేట కాలనీ చెరువులు సింగారం దొడ్ల తదితరుల గ్రామాల క్రీడాకారుల మ్యాచులు తీవ్ర ఉత్కంఠతో కొనసాగాయి నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయడంతో క్రీడలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి మండలంలోని పలువురు సర్పంచులు కొమరం సత్యనారాయణ సోలం కేశవరావు తొలెం రమేష్ ఆదివాసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించినటి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న- అంతర్గాం తహశీ సిల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి తూము రవీందర్ పటేల్, తిరుపతి**

**పెద్దపల్లి జిల్లా, జనవరి 13 (డి డి 09 వార్త)**

అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా నిర్వహించేటువంటి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తెలుగు సాంప్రదాయపరంగా సంక్రాంతి పండుగకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొనడం జరిగిందని ఈ పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అంతర్గాం తహశీ ల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్,ఉప సర్పంచ్ ఉషా,వార్డు మెంబెర్స్, అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, పంచాయితీ కార్యదర్శి అంకం రవి,ఎపిఎం సదానందం,సీ సీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, మహిళలు, గ్రామస్తులు మరియు పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలి

- **కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసిన టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్.**

**డిడి9వార్త / రామగుండం జనవరి 14:**

ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతర కోట్లాది మంది భక్తుల కొంగు బొంగరం మైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు దేశ నలుమూలల నుండి కుల మతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కేంద్ర ప్రభుత్వం. జాతీయ హోదా ను కల్పించకుండా "ఆదివాసీ గిరిజన జాతరను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని సమ్మక్క సారలమ్మ జాతర ను జాతీయ పండుగగా గుర్తించాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."ఈ సందర్భంగా గోదావరిఖని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈదునూరి నర్సింగ్ మాట్లాడుతూ.. 1996 వ సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించి ప్రభుత్వం జాతరను నిర్వహిస్తున్నప్పటికీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోకోరో నిధులు కేటాయించినప్పటికీ జాతరకు వచ్చే కోట్లాదిమంది భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు



త్రాగునీరు, వసతులు సరిగా లేక భక్తులు ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందనీ అన్నారు. రాష్ట్ర పండుగ గా గుర్తించి రెండు దశాబ్దాలు గా గడిచిపోతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించ లేక పోవడం దురదృష్టకరమని అన్నారు.సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లయితే జాతరకు కోట్లాది రూపాయల నిధులతో. టూరిజం డెవలప్మెంట్ తో పాటు గా మేడారం ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనీ ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు జాతీయ స్థాయిలో ప్రత్యేకతను సంతరించుకుంటయనీ అన్నారు. ఆదివాసీ గిరిజనులకు సరైనా గుర్తింపు లభిస్తుందని మేడారం చుట్టూ ప్రక్కల అభివృద్ధి తో..పాటుగా యువతకు వివిధ రంగాల ప్రజానికానికి ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు.ఈ నెల జాతర ప్రారంభం అయ్యే లోపు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గా గుర్తించాలని ఈదునూరి నర్సింగ్ తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

# మానవ నిర్లక్ష్యం వలననే రోడ్డు ప్రమాదాలు

**భూపాలపల్లి జనవరి 13 ( డి డి 9 వార్త )**

ప్రమాదాలు అన్ని ఎక్కువగా మానవ నిర్లక్ష్యం మూలంగానే జరుగుతున్నాయని ఎస్పి సిరిశెట్టి సంకీర్త అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అరైవ్.. అలైవ్ ( రోడ్ సేఫ్టీ ) కార్యక్రమం లో భాగంగా గొల్లబుద్ధారం లో మంగళవారం నాడు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగామానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని,ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగ పరిమితిని మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొంటున్న మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను వారి అనుభవాల




ద్వారానే ప్రజలకు తెలియజేశారు . ఈ సంఘటనలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం తీసుకువచ్చేలా ఉపయోగపడ్డాయని ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలను జీవితాంతం బాధలోకి నెట్టే ప్రమాదం ఉందని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే “అరైవ్. అలైవ్ ” కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రవాణాశాఖ అధికారి సందాని, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన వెంకటాపురం పోలీస్..

- **రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యం..**
- **రోడ్డు భద్రత నియమాలు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాటించాలి.**
- **అత్యవసర సమయంలో 112 నెంబర్ కి కాల్ చేయండి.**




**జనవరి 13 డి డి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ArriveALive2026 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని వెంకటాపురం పోలీస్ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముత్యం రమేష్ మాట్లాడుతూ..కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం, ప్రతి ఊరిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని.. ప్రతి ప్రయాణం సురక్షితంగా ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి అని ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన స్పష్టం చేశారు. దీని కనుగుణంగా కొన్ని సూచనలు చేశారు, ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదు అని, సిగ్నల్ జంపింగ్, తప్పు దారి ప్రయాణం మరియు అధిక వేగంతో వాహనాలు నడపరాదని ఆయన తెలియజేశారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను స్వచ్ఛందంగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులలో 112 నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. అలాగే ప్రమాదం జరిగిన తర్వాత తొలి" గోల్డెన్ అవర్" సమయంలో సరైన వైద్య సహాయం అందించితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి, పోలీస్ సిబ్బంది, వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ సన్నీ, నూగురు సర్పంచ్ ఇండ్ల శ్రీను, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్, పెద్ద ఎత్తున వాహన దారు లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **పేదలందరికీ సంక్షేమ పథకాలు.**
- **కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం.**
- **పెద్దపల్లి పట్టణంలో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు.**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**



**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 14:**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్టి కి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి కి పెరగకుండా చూసుకోవాలని సూచించారు. గత పాలకులు పేదలకు డబల్ బెడ్ రూంలు ఇస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పెద్దపల్లి నియోజకవర్గంలో చూసుకున్నట్లయితే అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం

**భూపాలపల్లి జనవరి 13( డిడి 9 వార్త )**

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం నాడు ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, రవాణా, టీజీఎండీసీ తదితర శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గతంలో మాన్యువల్ కూపన్ల ద్వారా ఉచితంగా ఇసుక అందించామని, ఇకపై ఆ విధానాన్ని పూర్తిగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై జిల్లాలో ఇసుక అవసరమైన లబ్ధిదారులు తప్పనిసరిగా “మన ఇసుక వాహనం” యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా ఇసుక పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. త్వరలోనే తహసీల్దార్లు, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై విశ్లేషణ చేస్తామని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు ఇరిగేషన్, టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్‌లోడింగ్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. జిల్లాలోని వాగుల నుంచి అక్రమంగా ఇసుకతరలించినా, అక్రమ డంపులు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తెలిపారు.పోలీసులతో కలిసి నిరంతరం తనిఖీలు చేపడతామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.ఇసుక రీచ్‌లు, వాగుల నుంచి ఇసుక తరలించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని, అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా అధికారి సంధాని, ఆర్డీఓ హరి కృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలాయపాలెం జనవరి 13 (డి డి 9 వార్త )**

గ్రామీణ ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న విస్తృతమైన బ్యాంకింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తిరుమలాయపాలెం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్వయం సహాయ సంఘాలు చిన్న వ్యాపారాలు యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆర్థిక పథకాలను బ్యాంకు ద్వారా సులభంగా పొందవచ్చు అన్నారు. పంట రుణాల విద్యా రుణాలు గృహ రుణాలు మహిళ సాధికారత రుణాలతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడం ని లక్ష్యంగా బ్యాంకు పనిచేస్తుందని ఖాతాదారులను నేరుగా బ్యాంకును సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు ప్రజల ఆర్థిక అభివృద్ధి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎప్పుడు ముందుంటుందని ఆయన భరోసానించారు. గ్రామీణ అభివృద్ధికి తోడ్పడే తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలతో ఆర్థిక పురోగతి సాధించండి రైతులు యువతకు వరంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు పని చేస్తుంది ప్రభుత్వ పథకాలు బ్యాంకు ద్వారానే సులభమైన చేరిపోతాయని వారన్నారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు ఫీల్డ్ ఆఫీసర్ గోపీచంద్ గ్రామ దీపికలు మేకల కృష్ణవేణి గోపాజి ఉపేంద్ర బ్యాంకు మిత్ర అనిత జాల ఉమేష్ కళాబృందం సభ్యులు శ్రీనివాస్ రాజు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు






# అధైర్య పడొద్దు అండగా ఉంటాము..

- **అనాధలైన కుటుంబానికి అండగా బీసీ సంఘం.**

**జనవరి 13 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం ముకునూరు పాలెం గ్రామం లో శత కొన్ని రోజుల క్రితం తల్లిని తండ్రిని కోల్పోయి అనాధలైన సోయం కామయ్య, సమ్మక్క కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం, మూడు వేల రూపాయలు మరియు 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండలం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరూ ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. గ్రామంలో ఎవరైనా పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తమకు తెలియజేయాలని తమకు తోచినంత సాయాన్ని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ సంఘాన్ని అభినందించారు.

# పేకాట స్థావరం పై దాడి

**మహాదేవపురం జనవరి 13 ( డిడి 9 వార్త )**


మహాదేవపూర్ లోని పేకాట స్తావరం పై మంగళవారం నాడు పోలీసులు దాడి జరిపి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మహదేవపూర్ లోని గడి హనుమాన్ నగర్ లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో గడి హనుమాన్ వాడలో పెట్రోలింగ్ చేస్తుండగా కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. వారుపోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని, వారి వద్ద నుండి 8,370 రూపాయల నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# సూరారం లో రోడ్ సేఫ్టీ వారోత్సవాలు

**మహాదేవపూర్ జనవరి 13 ( డిడి 9 వార్త )**

రోడ్డు సేఫ్టి వారోత్సవాల సందర్భంగా మహదేవపూర్ మండలం లోని సూరారం గ్రామం లో మంగళవారం నాడు ( అరైవ్ అలైవ్ ) కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాలకుకారణమవుతున్న అంశాల మీద యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యువత కు బండి నడిపేటప్పుడు అన్ని పత్రాలు కలిగి ఉండాలని, తప్పక హెల్మెట్ దరించాలని, అతి వేగం గా వాహనాలు నడుపొద్దు అని సూచించారు. రోడ్డు భద్రత నిబధనలను ఉల్లంగిస్తే భారీ జరిమానాలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్. ఐ పవన్ కుమార్, రెండవ ఎస్.ఐ, సాయి శశాంక్, తదితరులు పాల్గొన్నారు.





# గృహజ్యోతి లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభాకాంక్షలు

- **వాజేడు మండలంలో శుభాకాంక్ష పత్రాల పంపిణీ**

**వాజేడు జనవరి 13 (డీడీ9 వార్త):**

ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సదుపాయం పొందుతున్న వినియోగదారులకు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండలంలో పలువురు గృహజ్యోతి పథక లబ్ధిదారులకు శుభాకాంక్ష పత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ భారం గణనీయంగా తగ్గిందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని, విద్యుత్ వినియోగంలో మితవ్యయం పాటిస్తూ, సమయానికి బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు "అరైవ్ అలైవ్" అవగాహన సదస్సు

**డిడి9వార్త / రామగుండం జనవరి 14:**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, రవాణా శాఖ మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్ - 2026" పేరిట రాష్ట్రస్థాయిలో 10 రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఏసీపీ శ్రీ గజ్జి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందని హెచ్చరించారు. అలాగే, ఆర్‌టీఓ పెద్దపల్లి మాట్లాడుతూ, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహనాల ఫిట్‌నెస్‌ను క్రమం తప్పకుండా పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.




# మహబూబాబాద్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 13:**

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో 59.62 కోట్లతో మంగళవారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. వాటిలో మహబూబాబాద్ పట్టణం లో

ఇల్లందు రోడ్ లోని 17 వార్డ్ లో 55 లక్షల విలువ కలిగిన సి సి రోడ్లు. డ్రైనేజ్ కాలువలు పైపు లైన్ నిర్మాణం, బేతోలు పరిధిలో 50 లక్షల వ్యయంతో

అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం, బంధం చెరువు సుందరీ కరణ అభివృద్ధి పనులు 7 కోట్లు, 9వ వార్డు అభివృద్ధి



పనుల కోసం 64 లక్షలు, తహసిల్దార్ కార్యాలయం వద్ద అభివృద్ధి పనులు అంతర్గత సీసీ డ్రైనేజీలు 40 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు.

మూడు కోట్ల జంక్షన్ పరిధిలో అంతర్గత రోడ్లు, సిసి డ్రైన్స్, 59 లక్షల వ్యయం, నందన గార్డెన్ రోడ్డు హస్తినాపురం కాలనీ అభివృద్ధి వరద ముంపు నివారణకు డ్రయిన్స్ నిర్మాణం, 12 కోట్ల వ్యయంతో, ఇల్లందు రోడ్డు జ్యోతిరావు పూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు సీసీ రోడ్లు డ్రైనేజీలు 50 లక్షల 32,18 వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు 1 కోటి రూపాయల వ్యయంతో, 13,14వ వార్డులలో మోర్ సూపర్ మార్కెట్ కు బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులకు, కోటి రూపాయలతో శంకుస్థాపన చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పాల్గొన్నారు

# గిరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి..

- **కంసాన్ పల్లి -కిరాయి గుట్ట బీటి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(డిసెంబర్13)...**



గిరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి మంగళవారం నాడు ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గిరాయి గుట్ట తాండ రూ. 2కోట్ల విలువైన బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో అందరూ సహకరించాలని, కాంట్రాక్టర్ల ను ఇబ్బంది పెట్టకుండా వారికి సహకరిస్తే వేగంగా పనులు పూర్తవుతాయనివెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. అదేవిధంగా షాద్ నగర్, కొత్తూరు మున్సిపాలిటీలను కూడా వార్డుల వారీగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్లకు ఆయన అభినందించడంతోపాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో చించోడు కంసాన్ పల్లి మధ్యన రెండు లైన్ల బీటీ రోడ్డుప్రారంభమవుతుందని, ఇందుకోసం మూడు కోట్లు మంజూరు అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా భీమారంకంసాన్ పల్లి రహదారిని కూడా బాగు చేస్తామని హామీ ఇచ్చారు.

**స్వామి దర్శనం మహాభాగ్యం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

గిరాయి గుట్ట తండాలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఎంతో ప్రాధాన్యత కలిగిన పురాతన ఆలయం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈరోజు స్వామివారిని దర్శించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ ఆలయ అభివృద్ధికి గతంలోతాము కూడాసహకరించామనిఅయితే బూర్గుల రామకృష్ణారావు కుటుంబానికి చెందిన వారు ఈ ఆలయానికి అన్ని విధాల సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తాండాకైనా, ఆలయానికైనా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు...

# తోగ్గుగూడెం 'మినీ మేడారం' జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**మణుగూరు. జనవరి 13 (డి డి 9వార్త)**

- లక్షలాది భక్తుల రాకకు సర్వం సిద్ధం
- తోగ్గుగూడెం మినీ మేడారం జాతరపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్ష
- తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను తలపించేలా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలం, తోగ్గుడెం గ్రామంలో

ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో జరగనున్న 'మినీ మేడారం' జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది.

ఈ జాతర ఏర్పాట్లపై పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు * మాట్లాడుతూ –**

***"భక్తులే ముఖ్యము...**

లక్షలాదిగా వచ్చే భక్తులకు నీరు, విద్యుత్, వైద్య సేవలు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదు. ఇది ప్రజల పండగ. ప్రతి అధికారి అంకితభావంతో పని చేసి ఈ జాతరను మర్చిపోలేని విధంగా నిర్వహించాలి."* అని స్పష్టం చేశారు.

- శాఖల వారీగా ఎమ్మెల్యే కీలక ఆదేశాలు:
- సింగరేణి & మున్సిపాలిటీ
- గుంతలు పూడ్చి రోడ్లు చదును చేయాలి
- తాగునీటి ట్యాంకర్లు, హ్యాండ్ పంపులు ఏర్పాటు
- వీధిదీపాలు, హైమాస్ట్ లైట్లతో పూర్తి లైటింగ్
- విద్యుత్ శాఖ
- అటవీ ప్రాంతంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా
- భక్తుల బస ప్రాంతాల్లో చీకటి లేకుండా లైటింగ్
- పోలీస్ & ట్రాఫిక్ శాఖ
- ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక రూట్ మ్యాప్
- పటిష్ట పోలీస్ బందోబస్తు
- మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక భద్రత
- ఫారెస్ట్ & ఫైర్ శాఖ
- అగ్నిప్రమాద నివారణకు అప్రమత్తత
- భక్తులను ఇబ్బంది పెట్టకుండా అనుమతులు
- హెల్త్ డిపార్ట్‌మెంట్
- తాత్కాలిక మెడికల్ క్యాంపులు
- అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటు
- శానిటేషన్ విభాగం
- మొబైల్ టాయిలెట్లు
- చెత్త సేకరణ వ్యవస్థ
- పారిశుధ్యంలో ఎలాంటి రాజీ లేదు

**భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక అనుమతులు:**

- అన్నదాన కేంద్రాలు, మంచినీటి స్టాళ్లు
- కోళ్లు, మేకలు కోసేందుకు ప్రత్యేక ప్రదేశాలు
- వ్యాపార స్టాళ్లు, తాత్కాలిక షాపులు
- ఎగ్జిబిషన్లు, వినోద కార్యక్రమాలకు జోన్‌లు
- విస్తృత వాహన పార్కింగ్ సౌకర్యం



- అన్ని అనుమతులు భక్తులకు ఇబ్బంది లేకుండా మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.
- విద్యార్థులే వాలంటీర్లు
- స్కౌట్స్ & గైడ్స్, NCC విద్యార్థులను భక్తుల సేవా కార్యక్రమాల్లో వినియోగించుకోవాలని, వారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.
- తోగ్గుడెం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, అభయ కమిటీ సభ్యులు, ఎంపీడీవో, సింగరేణి, రెవెన్యూ, పోలీస్ తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ మినీ మేడారం జాతరను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలని
- పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు * పిలుపునిచ్చారు.



# మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ?

- సమ్మక్క–సారలమ్మ జాతరలోనే మంత్రివర్గ సమావేశం?
- సోషల్ మీడియాలో వైరల్
- ఇంకా 13 రోజుల్లో మహాజాతర
- జోరుగా కొనసాగుతున్న జాతర ఏర్పాట్లు
- మేడారం రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో సమావేశం?
- సీఎం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి భేటీ చర్చ
- సీనియర్ నేతల ద్వారా బయటకు వచ్చిన సమాచారం
- జిల్లాలు, మండలాలకు విస్తరించిన ప్రచారం
- ఇది నిజమా? లేక ఊహాగానమా?
- మేడారంలోనే సమావేశంపై రాజకీయ వర్గాల్లో చర్చ
- జాతర పనులను మంత్రులకు చూపించేందుకేనా భేటీ?
- 256 కోట్లతో చేపట్టిన పనుల పరిశీలన?
- ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై ప్రత్యేక దృష్టి
- అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు

**ఏటూరునాగారం క్రైం,జనవరి 13,(డీడీ9 వార్త ):**

మేడారం మహాజాతరకు ఇంకా 13 రోజులే మిగిలి ఉండగా, జాతర ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో మేడారంలోనే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ భేటీ ఎందుకు? మేడారంలోనే ఎందుకు? అనే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా మేడారంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో సీఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ విషయం తొలుత సీఎం కార్యాలయం (CMO) ద్వారా కాంగ్రెస్ సీనియర్ నేతలకు తెలిసినట్లు తెలుస్తోంది. ఆ తరువాత ఈ సమాచారం ఒకరి నుంచి మరొకరికి చేరుతూ జిల్లాల స్థాయికి, అక్కడి నుంచి మండల కేంద్రాలకు, చివరకు సోషల్ మీడియా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించినట్లు సమాచారం.

ఈ పరిణామంతో ఇది నిజమేనా? లేక కేవలం ఊహాగానాలేనా? అని చాలా మంది ప్రశ్నించుకుంటున్నారు. మేడారంలోనే క్యాబినెట్ భేటీ జరగడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించే అంశంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్‌లో జరిగే మంత్రివర్గ సమావేశాన్ని మేడారం వంటి గిరిజన ప్రాంతంలో నిర్వహించడం వెనుక ప్రత్యేక కారణాలు ఉన్నాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వం మహాజాతర ఏర్పాట్ల కోసం ఇప్పటికే సుమారు 256 కోట్ల రూపాయలతో పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పనుల పురోగతిని మంత్రులకు ప్రత్యక్షంగా చూపించడానికే మేడారంలో సమావేశం ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే జాతర అనంతరం గద్దెల పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను మంత్రివర్గానికి వివరించాలన్న ఉద్దేశంతో ఈ భేటీ ఉండవచ్చని సమాచారం.

మేడారం మహాజాతర కేవలం పండుగ మాత్రమే కాదు, ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉత్సవం కావడంతో, అక్కడే మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తే రాజకీయంగా, పరిపాలనపరంగా కీలక సందేశం వెళ్లే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉండటంతో, ఇది నిజమా? కేవలం ప్రచారమా? అన్నది వేచి చూడాల్సిందే.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం

**మంథని, జనవరి 13 (డిడి 9 వార్త):**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ‘అరైవ్ అలైవ్’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ తెలిపారు. మంగళవారం రామగిరి మండలంలోని పన్నూరు, రాజాపూర్ గ్రామాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ రాజు గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ప్రభుత్వం ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ వాడకపోవడం, అతివేగం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు మాట్లాడకూడదని స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకూడదని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సైలు తాడవేణి శ్రీనివాస్, పురుషోత్తం, దివ్య, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు అధికారుల సూచన

- డివిజన్ గా మధిర,సబ్ డివిజన్ గా బోనకల్
- విద్యుత్ శాఖ ఏడి ఆనంద్,ఏఈ శ్రీధర్

**బోనకల్,జవనరి13,(డీడీ9 వార్త):**

కొత్త విద్యుత్ కనెక్షన్ కొరకు మీ సేవలో దరఖాస్తు చేసే వినియోగదారులు ఖమ్మం డివిజన్ బదులు మధిర డివిజన్ అని, పెద్దగోపతి సబ్ డివిజన్ బదులు బోనకల్ సబ్ డివిజన్ అని దరఖాస్తు చేసుకోవలసిందిగా మధిర బోనకల్ విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, చింతకాని ఏఈ చావా శ్రీధర్ విద్యుత్ వినియోగదారులకు తెలియజేసినారు.చింతకాని మండలం మధిరసబ్ డివిజన్ కు మార్చడం వలన కొన్ని మార్పులు జరిగాయని,అదేవిధంగా ఈ క్రింది విధంగా టోల్ ఫ్రీ నెంబర్లు ఉంటాయని వారు తెలిపారు.

చింతకాని మండల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఈ విధంగా సంప్రదించవచ్చు

టోల్ ఫ్రీ నెంబర్ 1912

విద్యుత్ శాఖ వాట్సాప్ 7901628348

tgnpdcl యాప్ కన్స్యూమర్ గ్రీవెన్స్.

# సంక్రాంతి పండుగ వేళ ఆర్టీసీ స్పెషల్ సర్వీసుల పేరుతో అదనపు చార్జీలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(డిసెంబర్13)...**

సామాన్యుడి ఆవేదన హ్యాపీ సంక్రాంతిసంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికులకు వెసులుబాటు కల్పించాల్సిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ), స్పెషల్ సర్వీసుల పేరుతో సుమారు 40 శాతం వరకు అదనపు చార్జీలు వసూలు చేస్తుండటం పట్ల సామాన్య ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ₹80 ఉన్న టికెట్ ధరను పండుగ కానుకగా ₹110కి పెంచడం ద్వారా ప్రయాణికులపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నప్పటికీ, పురుష ప్రయాణికులపై మాత్రమే అదనపు వసూళ్లు చేయడం న్యాయమా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.




ఇక “స్పెషల్ సర్వీసులు” అనేవి సాధారణ సర్వీసులకు మించిన ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నాయనే విషయంపై స్పష్టత లేకపోవడం కూడా ప్రయాణికుల్లో అసంతృప్తిని పెంచుతోంది. పండుగ సమయాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలకన్నా ప్రజాసేవకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, సామాన్యుడిపై భారంగా మారే విధానాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలి అని ప్రయాణికులు కోరుతున్నారు సామాన్యుడి ఆవేదన.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి మంటలు

**వైరా, జనవరి 13,డిడి9 వార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి మరియు సంక్రాంతి సందర్భంగా బ్రహ్మీ ముహూర్తంలో ఉదయం 4 గంటలకు భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భోగి మంటలు కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయంలు తెలిపే విధంగా ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే సంక్రాంతి పండగ సందర్భంగా భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ భోగిమంటల కార్యక్రమంలో ప్రతి లయన్ మెంబర్ ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.



## జనవరి 20న డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక క్యాంప్

**బోనకల్,జవనరి13,(డీడీ9 వార్త):** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం శ్రీ కృష్ణం రాజు మెమోరియల్ యునైటెడ్ కింగ్డమ్ ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యం లో డయాబెటిస్ అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ గోంగూర వేంకటేశ్వర్లు,ఏడుకొండలు డయాబెటిస్ వ్యాధిపై అవగాహన వ్యాధి వల్ల వచ్చే ఇబ్బందులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్వైజర్ కు,ఏఎన్ఎం, ఎంఎల్ఎచ్పీఎస్,ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.జనవరి 20వ తేదీన మధిర రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 9గంటల నుండి 6:30 గంటల వరకు నిర్వహించే క్యాంప్ గురించి చెప్పి,డయాబెటిస్ లక్షణాలు ఉన్నవారు,డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు, డయాబెటిస్ వల్ల పుండ్లతో పాటు ఏ ఇతర వ్యాధుల వల్ల వచ్చిన మానని పుండ్లు ఉన్నవారిని ఈ క్యాంప్ కు వచ్చేలా చూడాలని తెలిపారు.క్యాంప్ కు వచ్చే వారికి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు,డయాబెటిక్ ఫుట్ కేర్ పై అవగాహనఅవసరమైన వారికి డాప్లర్ టెస్ట్,పుండు పై మానని చర్మాన్ని తీసివేయిట ఆపరేషన్ అవసరమైన వారికి మరుసటి రోజు చేయటం మరియు మందుల పంపిణీ చేస్తారు, మండలంలో అలాంటి వ్యాధిగ్రస్తులను క్యాంప్ జరుగు స్థలమునకు తీసుకు వెళ్ళటానికి బస్ సౌకర్యంతో పాటు,భోజన సదుపాయం కూడా ఉంటుందని తెలియజేశారు.ఈ క్యాంప్ ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి,జిల్లా వైద్యారోగ్య శాఖ సూపర్వైజర్ వేణుగోపాల్,సూపర్వైజర్లు స్వర్ణలత శోభారాణి,ఎమ్మెల్ హెచ్ పిలు,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న బాలికకు వైరా లయన్స్ క్లబ్ 10,000 ఆర్థిక సాయం

**వైరా, జనవరి 13,డిడి9 వార్త :** స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన మునగాల సింహాద్రి సరోజినీ దంపతుల మూడేళ్ల కుమార్తె దురదృష్టవశాత్తు వేడివేడి గిన్నె లోని పప్పు మీద పడటంతో శరీరం కాలిపోయింది.ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ కుటుంబానికి చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ స్పందించారు. వైరాలోని శిరిడి సాయి మందిరంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల నగదు సహాయాన్ని బాధిత కుటుంబ బంధువుడు మునగాల పుల్లయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, క్లబ్ సభ్యులు నల్ల మోతు లక్ష్మీనారాయణ చింతల పూడి వెంకటేశ్వరరావు మాదినేని దుర్గాప్రసాద్ సాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలకు గ్రామీణ శోభ

- **ప్రతి ఇంటి ముందు డూ డూ బసవన్న పంటల పండుగ**
- **సంక్రాంతిని ప్రతిబింబిస్తూ, రంగురంగుల ముగ్గులు–డూడూ బసవన్నలతో గ్రామాలు కళకళలాడుతున్నాయి; సంప్రదాయం, సుభిక్షం, కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది....**



**పినపాక, జనవరి 13 (డి డి 9 వార్త) ఆర్చి..** సంక్రాంతి సంబరాలలో ప్రతి ఇంటి ముందు కనిపించే డూ డూ బసవన్న తెలుగు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. పంటలు చేతికొచ్చిన ఆనందాన్ని, ప్రకృతికి కృతజ్ఞతను తెలియజేసే ఈ పండుగలో డూ డూ బసవన్నకు విశేష స్థానం ఉంది. ముఖ్యంగా రైతు కుటుంబాల్లో సంక్రాంతి ముందురోజు నుంచే ఇంటి ముందు ఆవుపేడతో లేదా మట్టితో బసవన్నను తయారు చేసి, పసుపు, కుంకుమ, పూలతో అందంగా అలంకరిస్తారు. ఇంటి ముందు వేసే రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మల మధ్య డూ డూ బసవన్న శోభాయమానంగా కనిపిస్తుంది.

డూ డూ బసవన్నను ఇంటి ముందు ఉంచడం ద్వారా ఇంట్లో సుభిక్షం, సంపద, ఆరోగ్యం కలగాలని కోరుకుంటారు. ఇది వ్యవసాయానికి ఆధారమైన పశువుల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఎద్దులు, ఆవులు రైతు జీవితంలో కీలకమైనవని, వాటి శ్రమ వల్లే పంటలు పండుతున్నాయనే భావన ఇందులో నిక్షిప్తమై ఉంది. సంక్రాంతి రోజున పశువులను పూజించి, వాటికి ప్రత్యేకంగా భోజనం పెట్టే సంప్రదాయానికి కూడా ఇది ప్రతిబింబంగా ఉంటుంది. ఈ సంప్రదాయంలో పిల్లలు పెద్దలతో కలిసి పాల్గొనడం వల్ల కుటుంబంలో ఐక్యత పెరుగుతుంది. చిన్నారులు డూ డూ బసవన్న చుట్టూ ఆడుకుంటూ పండుగ ఆనందాన్ని ఆస్వాదిస్తారు. ఆధునిక జీవనశైలిలో ఎన్నో మార్పులు వచ్చినా, డూ డూ బసవన్న సంప్రదాయం ఇప్పటికీ గ్రామాల్లో జీవంతంగా కొనసాగుతోంది. ఇది మన పూర్వీకుల జీవన విధానాన్ని, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, సంక్రాంతి పండుగకు ప్రత్యేక గుర్తింపును ఇస్తోందన్నారు...

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం..

- **ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల. శ్రీనివాస్ గౌడ్..**

**మణుగూరు. జనవరి 13 (డి డి 9వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలో మంగళవారం నాడు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "బిసి ల ఆత్మీయ సమ్మేళనం" సంక్రాంతి ముగ్గుల పోటీ, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యుల అభినందన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శ్రీమతి తోట. దేవి ప్రసన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి.వీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ. ఎమ్. చారి,గుండ్ల. వెంకటేశ్వర్లు (జి వి),బాసెట్టి. కవిత తదితరులు పాల్గొన్నారు.



# వాడ బలిజ క్యాలెండర్ ఆవిష్కరణ..

- **ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి.**
- **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులను కల్పించాలి.**
- **వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్.**

**జనవరి 13 డిడి 9 వార్త వాజేడు.** ములుగు జిల్లా వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో మంగళవారం ఓడబలిజ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి హాజరయ్యారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ కమిటీ, జిల్లా కమిటీ, కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాడబలిజ అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ.. వాడబలిజలు ఎంత ఐక్యంగా ఉండాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు హక్కులు కల్పించాలని, వాడ బలిజ సంఘం పుట్టి 25 సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు. గోదావరి నది నాసిక్ లో పుట్టి 1465 కిలోమీటర్ల మేర మన వాడబలిజలు విస్తరించి ఉన్నారని ఆయన తెలిపారు. మన కులంలో ఉండేటటువంటి వ్యక్తులు విడిపోతే బలహీన పడతామని, కష్ట సమయాల్లో కలిసికట్టుగా ఉంటే ధైర్యాన్నిస్తుందని, కలిసికట్టుగా ఉంటే ధైర్యాన్నిస్తుందని.. విజయానికి మార్గం చూపుతుందని ఆయన అన్నారు. వాడ బలిజలకు ఎటువంటి సమస్య




వచ్చినా తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం తరపున ముందుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు చింతూరీ వెంకటరావు, అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరింగ్ కి చందు, ఉపాధ్యక్షులు గారల ఆనంద్, వ్యవస్థాపకులు జనార్ధన్, సీనియర్ నాయకులు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, బొల్లె నరేష్, అల్లి సూరిబాబు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి, మండల అధ్యక్షులు గారల నాగార్జున రావు, మహిళలు వాడబలిజ యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాంజ గాలి పటాలు
# ప్రజల్లో భయం, ఆందోళన

మాంజ గాలి పటాల వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ప్రజల్లో భయం, ఆందోళన పెరుగుతోంది. నిషేధం ఉన్నప్పటికీ మాంజ దారాలు దుకాణాల్లో లభిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా లేదా అన్న సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారని విమర్శలు ఉన్నాయి. పిల్లలు, తల్లిదండ్రులకు మాంజ ప్రమాదాలపై సరైన అవగాహన కల్పించకపోవడం వల్ల ప్రమాదాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలు, కాలనీల్లో అవగాహన శిబిరాలు, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మీడియా, సోషల్ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేసి, మాంజ గాలి పటాల ముప్పుపై స్పష్టమైన సమాచారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన





- **.సంక్రాంతి సెలవుల్లో మాంజ గాలి పటలు ప్రాణాలకు ముప్పు..**
- **పిల్లల ఆటలు ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు ప్రమాదంగా మారుతున్నాయి గుప్పెట్లో భయం..**
- **నిషేధం ఉన్నా కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల్లో విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు...**
- **మాంజ దారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్....**

**పినపాక, జనవరి 13 (డి డి 9 వర్త్) ఆర్చి..**

సంక్రాంతి పండుగ సెలవులు వచ్చాయంటే పిల్లలకు పతంగుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా మారతాయి. పల్లెల నుంచి పట్టణాల వరకు ఆకాశం మొత్తం రంగురంగుల గాలి పటాలతో నిండిపోతుంది. అయితే ఈ ఆనందోత్సాహాల మధ్య మాంజ గాలి పటలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ముఖ్యంగా మాంజతో తయారు చేసిన దారాలు గాజు ముక్కలు, రసాయనాలతో ఉండటంతో అవి పదునుగా మారి తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

పిల్లలు అమాయకంగా ఆటలలో మునిగిపోతున్నప్పటికీ, రహదారులపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు, పాదచారులు మాంజ దారాల వల్ల గాయపడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల మెడలు కోసుకుపోయి ప్రాణాపాయం ఏర్పడిన ఘటనలు కూడా ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అంతేకాదు, పక్షులు మాంజ దారాల్లో చిక్కుకుని గాయపడటం లేదా మరణించడం వల్ల పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోంది.

ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, మాంజ గాలి పటాలు కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ షాపుల్లో సులభంగా లభిస్తున్నాయి. నిషేధం ఉన్నప్పటికీ, పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమంగా విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా సంక్రాంతి సెలవుల సమయంలో ప్రమాదాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీంతో మాంజ గాలి పటాలు, మాంజ దారాలు దుకాణాల్లో దొరకకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు సంబంధిత డిపార్ట్మెంట్‌ను కోరుతున్నారు. ప్రత్యేక దాడులు నిర్వహించి, అక్రమ విక్రయాలపై జరిమానాలు విధించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను మాంజ దారాల ప్రమాదాలపై అవగాహన కల్పించి, సురక్షితమైన కాటన్ దారాలతోనే గాలి పటాలు ఎగరవేయాలని సూచిస్తున్నారు.

ఆనందం పేరుతో ప్రాణాలకు ముప్పు తెచ్చే మాంజ గాలి పటాలకు చెక్ పెట్టి, సురక్షితమైన సంక్రాంతి పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు....

## అష్టాక్షరి మహా మంత్ర హోమం

**చర్ల, జనవరి 13 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో మంగళవారం ధనుర్మాసంలో భాగంగా తిరుప్పావై గ్రంథంలోని 29వ పాసురాన్ని భక్తురాలు శ్రీ జానకి దేవి పఠించారు. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించినప్పుడే ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి వారికి వేకువజామునే సహస్రనామ తులసీదళార్చన కార్యక్రమాన్ని అర్చకులు పురుషోత్తం, హరిప్రసాద్ నిర్వహించారు. అనంతరం వేద బ్రాహ్మణులచే అష్టాక్షరి మహా మంత్ర హోమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి నామస్మరణతో గోవింద నామాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ స్వామివారి కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంజి పురుషోత్తం, వెంగళ వెంకటరమణ, ఎడ్ల సత్తిబాబు, మచ్చ వీర్రాజు, గోరంట్ల వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి , సరోజ, సావిత్రి, రవణ, సీత, సుమలత, ఝాన్సీ, జానకి, వరలక్ష్మి, భూష్ణ దేవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద రహిత సింగరేణి లక్ష్యంగా సేఫ్టీ సమీక్ష సమావేశం

- **ఇల్లందు క్లబ్‌లో గనుల రక్షణపై అవగాహన**
- **సేఫ్టీ కల్చర్ పెంపుపై ప్రత్యేక దృష్టి**
- **నిరంతర శిక్షణతో గనుల్లో భద్రతా బలోపేతం**
- **సాంకేతిక నైపుణ్యాలతో ప్రమాదాలు అరికట్టే యత్నం డీజీఎంఎస్ టి.ఆర్. కన్నన్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 13 (డిడి9 వార్త):**

సింగరేణి సంస్థను ప్రమాద రహితంగా మార్చాలనే లక్ష్యంతో గనుల రక్షణకు సంబంధించిన సేఫ్టీ కల్చర్ అండ్ కంటిన్యూస్ లెర్నింగ్ అవగాహనా సమీక్ష సమావేశాన్ని సోమవారం ఇల్లందు క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎంఎస్ సౌత్ సెంట్రల్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ టి.ఆర్. కన్నన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు, డీజీఎంఎస్ అధికారులు అశోక్ కుమార్, ఎన్. నాగేశ్వరరావు, రాజ్ కుమార్, దిలీప్ కుమార్, కే. ప్రేమ్ కుమార్, అనికేత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గనులలో పని చేసే ప్రతి ఉద్యోగి, అధికారి రక్షణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పని ప్రదేశాల్లో సేఫ్టీ స్లొగన్స్ ఏర్పాటు చేయడం, ఆధునిక పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాలు, రక్షణ పరికరాల వినియోగం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. మారుతున్న చట్టాలు, నూతన విధానాలకు అనుగుణంగా అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు శిక్షణ పొందాలని సూచించారు.

డీజీఎంఎస్ స్థాపనకు 125 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, మైనింగ్ ఇండస్ట్రీలో ప్రమాదాల నివారణకు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. డీజీఎంఎస్-సింగరేణి సంయుక్తంగా చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు గనుల భద్రతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ 1,2,3, బెల్లంపల్లి రీజియన్, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జీఎంలు, రక్షణ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, సర్వే అధికారులు, గనుల మేనేజర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

